# మీ బిడ్డగా వస్తున్నా.. ఆశీర్వదించండి

- ప్యాకేజీ నాయకులను నమ్మకండి
- బీఆర్ఎస్‌తోనే మరిన్ని సంక్షేమ పథకాలు
- పొలిటికల్ టూరిస్టులతో ఒరిగేదేమీ లేదు
- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్
- చిలుకూరు మండలంలో విస్తృత పర్యటన



చిలుకూరు : ఆచార్యులగూడెంలో ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్‌తో కలిసి డ్యాన్స్ చేసి సంతోషం పంచుకుంటున్న మహిళలు

చిలుకూరు, నవంబర్ 11 : కోదాడ నియోజకవర్గవ్యాప్తంగా గ్రామాలను అభివృద్ధి చేసిన తాను మరలా రెండోసారి మీ బిడ్డగా వస్తున్నా ఆశీర్వదించాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ప్రజలను కోరారు. శనివారం ఆయన మండలంలోని పోలేనిగూడెం, బేతవోలు, చెన్నారిగూడెం, ఆచార్యులగూడెం, జెర్రిపోతులగూడెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో రైతును రారాజు చేసింది సీఎం కేసీఆరేనని పేర్కొన్నారు. రైతులకు రైతుబంధు, నాణ్యమైన విద్యుత్, సాగు నీరు, మద్దతు ధర ఇవ్వడంతో రాష్ట్రంలోని రైతుల బతుకులు మారాయన్నారు. గత ప్రభుత్వాల్లో కరెంటు లేక పొలాల దగ్గర పడుకున్న రోజులు మరలా కావాలా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకుల టికెట్లకే గ్యారెంటీ లేదుగాని వారు గ్యారంటీ పథకాలు ఇస్తామంటే హాస్యాస్పదంగా ఉందన్నారు. గ్రామాల్లోని కొందరు నాయకులు బీఆర్ఎస్‌తో లబ్ధి పొంది కాంగ్రెస్ డబ్బు సంచులకు అమ్ముడుపోయారని వారిని నమ్మి మరోసారి మోసపోకండని సూచించారు. గ్రామాల్లో అభివృద్ధి చూసి తనకు ఓటేయాలని కోరారు. గత ప్రభుత్వాల్లో గ్రామాలు పెంటదిబ్బలు, ముళ్ల కంపచెట్లతో దర్శనమిచ్చేవని, ప్రస్తుతం సకల మౌలిక వసతలతో కళకళలాడుతున్నాయని పేర్కొన్నారు. గ్రామాల్లో పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠధామాలు, డంపింగ్‌యార్డులు నిర్మించి ప్రజలకు ఇబ్బందుల లేకుండా చేశామన్నారు. గతంలో కాంగ్రెస్ వారికి ఓటేస్తే గెలిచాక హైదరాబాద్, బెంగుళూరులో ఉంటూ ప్రజలను గాలికి వదిలేశారని విమర్శించారు. టూరిస్టు నాయకులను నమ్మితే అరిగోస పడుతామని పేర్కొన్నారు. గ్రామాల్లో అర్హులందరికీ పింఛన్లు ఇచ్చామని, మరలా బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే రూ.3వేలు ఇస్తామన్నారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టులో భాగంగా రేషన్ కార్డు ఉండి అర్హులైన ప్రతి ఒక్కరికీ రూ.5లక్షల బీమా సౌకర్యం కల్పిస్తామన్నారు. రూ.400లకే గ్యాస్ ఇస్తామన్నారు. మహిళలకు సౌభాగ్యలక్ష్మి పేరుతో ప్రతినెలా రూ.3వేల నగదు ఇస్తామన్నారు. సీఎం కేసీఆర్ పాలనే రాష్ట్ర ప్రజలకు శ్రీరామరక్ష అని పేర్కొన్నారు. అనంతరం ఆచార్యులగూడెం వెళ్తున్న దారిలో హమాలీలు ధాన్యాన్ని బస్తాల్లో నింపుతుండడం చూసి కారు దిగి వారిని ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ సైతం వారితో కలిసి బస్తాల్లో ధాన్యం నింపారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు కొండా సైదయ్య, నాయకులు వనపర్తి లక్ష్మీనారాయణ, దొడ్డా సురేశ్, శివాజీ, తాళ్లూరి శ్రీను, కొవ్వూరి వెంకటేశ్వర్లు, జానకీరామాచారి, ఎలుగూరి నాగరాజు, పనస గోపి, ఉపేందర్, అంబాల రాంబాబు, లింగరాజు, పాష పాల్గొన్నారు.



నడిగూడెం : ప్రచారంలో పాల్గొన్న ప్రజలు

### జనసంద్రంగా గ్రామాలు

మండలంలోని పలు గ్రామాల్లో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పర్యటనకు స్థానికులు ఘన స్వాగతం పలికారు. మహిళలు మల్లయ్యయాదవ్‌కు తిలకందిద్ది హారతినిచ్చారు. గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది.

### బీఆర్ఎస్‌తోనే గ్రామాలు అభివృద్ధి

నడిగూడెం : బీఆర్ఎస్‌తోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం రాత్రి ఆయన మండలంలోని కరివిరాల, వెంకటరామాపురం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మాటలు నమ్మి మోసపోద్దని ప్రజలకూ సూచించారు. గత ప్రభుత్వాల హయాంలో దిక్కుతోచని స్థితిలో ఉన్న గ్రామాలు ప్రస్తుతం అన్ని రకాల మౌలిక వసతులతో కళకళలాడుతున్నాయి. మీ వాడిగా తను ఆశీర్వదించాలని కోరారు. కొందరు కరివిరాల గ్రామాభివృద్ధికి అడ్డుపడుతున్నారన్నారు. తన స్వగ్రామంలో ప్రతి ఇంట్లో అన్నలా, తమ్ముడిలా సంక్షేమ పథకాలు అందించే బాధ్యత తనదని హామీనిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ యాతాకుల జ్యోతీమధుబాబు, పార్టీ మండలాధ్యక్షుడు పల్లా నర్సిరెడ్డి, పాలడుగు ప్రసాద్, అనంతుల ఆంజనేయులు, అనంతుల మహేశ్, మహేశ్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు, ఖలీల్ అహ్మద్, కృష్ణ పాల్గొన్నారు.

## మల్లయ్యయాదవ్‌ను గెలిపించి బహుజనులు సత్తా చాటాలి

- వలసవాదుల కుట్రలను తిప్పికొట్టేందుకే బీఆర్ఎస్‌లో చేరిక
- ఆ పార్టీ నాయకుడు పచ్చిపాల వేణుయాదవ్



పచ్చిపాల వేణుయాదవ్

కోదాడ, నవంబర్ 11 : తెలంగాణ రాష్ట్రాన్ని అస్థిరపర్చేందుకు ఇంకా వలసవాదులు కుట్రలు చేస్తున్నారని, అందులో భాగంగానే చంద్రబాబు, షర్మిల తమ పార్టీలను ఇక్కడ ఎన్నికల బరిలో నిలపట్లేదని బీఆర్ఎస్ నాయకుడు పచ్చిపాల వేణుయాదవ్ అన్నారు. అందుకే తాను వైఎస్ఆర్‌టీపీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరినట్లు తెలిపారు. పట్టణంలో శనివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ మాజీ సీఎం వైఎస్ కుటుంబానికి విధేయుడిగా, జిల్లా విద్యార్థి విభాగానికి, యువజన విభాగానికి అధ్యక్షుడిగా పనిచేశానని ఉమ్మడి నిజామాబాద్ బాధ్యుడిగా షర్మిల వెంట వేలాది కిలోమీటర్లు పాదయాత్రలో భాగస్వామ్యం అయ్యానని తెలిపారు. తెలంగాణలో వైఎస్ఆర్‌టీపీ తరఫున బరిలో నిలిచేందుకు ఎందరో నాయకులు కోట్ల రూపాయలు ఖర్చు చేశారన్నారు. బీఫామ్‌లు ఇచ్చే సమయంలో కాంగ్రెస్‌తో కుమ్మక్కై పోటీ చేయట్లేదని పార్టీ శ్రేణులందరూ కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వాలని చెప్పడం వలసవాదుల కుట్రలో భాగమేనన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆ పార్టీ శ్రేణులు నిరసనలు తెలుపుతున్నారన్నారు. రేవంత్‌రెడ్డికి మద్దతుగా చంద్రబాబు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి మద్దతుగా షర్మిలమ్మ తమ పార్టీలను తాకట్టు పెట్టారని విమర్శించారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి సహకరించాలని తనపై ఒత్తిడి తెచ్చిన విషయాన్ని గుర్తు చేశారు.. నిజమైన కాంగ్రెస్ అభిమానులెవరూ కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలుకరని పేర్కొన్నారు. కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గంలో దివంగత వైఎస్ విగ్రహాలను తగులబెట్టిన ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి కాంగ్రెస్ అభిమానులు తగిన బుద్ధి చెబుతారన్నారు. ఈ కుట్రలను గుర్తించి తాను సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను మరోసారి ప్రజలకు చేరవేయాలనే లక్ష్యంగానే మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరినట్లు తెలిపారు. బహుజన బిడ్డ అన్ని వర్గాల ప్రజలతో కుటుంబసభ్యుడిగా మెలుగుతూ సంక్షేమ పథకాలను నేరుగా లబ్ధిదారులు ఇండ్లకే వెళ్లి అందిస్తున్న మల్లయ్యయాదవ్‌ను మరోసారి గెలిపించి బహుజనులు సత్తా చాటాలన్నారు.



నరకాసురుడి దిష్టిబొమ్మ దహనం చేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

### ఎస్ఆర్ఎం పాఠశాలలో ఘనంగా దీపావళి వేడుకలు

కోదాడ టౌన్, నవంబర్ 11 : పట్టణంలోని హుజూర్‌నగర్ రోడ్డులో గల ఎస్ఆర్ఎం పాఠశాలలో ముందస్తుగా దీపావళి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు దీపాలు వెలిగించి నరకాసురుడి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ కేశినేరి శ్రీదేవి మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా తరతరాలుగా దీపావళి పండుగను జరుపుకుంటున్నామని తెలిపారు. ప్రతిఒక్కరూ పర్యావరణానికి హాని కలిగించకుండా దీపావళి పండుగను జరుపుకోవాలని సూచించారు.

### కోదాడ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుల నియామకం

కోదాడటౌన్, నవంబర్ 11 : కోదాడ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులుగా కౌసిగన్ ఐఏఎస్, వ్యయ పరిశీలకులుగా ప్రమోద్‌కుమార్ ఐఆర్ఎస్‌ను నియమించినట్లు కోదాడ ఎన్నికల రిటర్నింగ్ అధికారి సూర్యనారాయణ తెలిపారు. పట్టణంలోని ఆర్ అండ్‌బీ గెస్ట్ హౌస్‌లో వీరు అందుబాటులో ఉండనున్నట్లు తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులు చేయదలచిన వారు నేరుగా గానీ, మొబైల్ ద్వారా గానీ సంప్రదించగలరని తెలిపారు. సాధారణ పరిశీలకులు కౌసిగన్ నంబర్ 9182324079, వ్యయ పరిశీలకులు ప్రమోద్‌కుమార్ 8522996876 నంబర్లను సంప్రదించగలరని కోరారు.

# ప్రజల మధ్య ఉండే నాయకుడిని గెలిపించాలి

- నియోజకవర్గవ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకుల ప్రచారం



మునగాలలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



కోదాడ టౌన్ : 30వ వార్డులో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మునగాల, నవంబర్ 11 : ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు మండలంలోని పలు గ్రామాల్లో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, సర్పంచ్ చింతకాయల ఉపేందర్, గ్రామ శాఖ అధ్యక్షుడు ఉడుం కృష్ణ, జానీ, పీఏసీఎస్ చైర్మన్ సీతారాములు, బంగారపు సత్యనారాయణ, కోల ఆంజనేయులు, గట్టు ఉపేందర్, శ్రీనివాస్, రాజేశ్ పాల్గొన్నారు.

మోతె : ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రావిపహాడ్ ఇన్‌చార్జి కోట రాంరెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ మెనిఫెస్టోను ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో పొడపంగి యలమంచి, సర్పంచ్ శ్యామిలేట్ కోటేశ్, కాకి సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

కోదాడ టౌన్ : ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ గెలిపించాలని కోరుతూ పట్టణంలోని 30వ వార్డులో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఆలేటి సత్యనారాయణ స్థానిక నాయకులతో కలిసి శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో గంధం శ్రీను, తంగెళ్ల సురేశ్, ఉల్లెందుల లింగయ్య, చలిగంటి వెంకట్, కస్తూరి వెంకట్, సైదులు, నవీన్, చరణ్, రవి, అప్పయ్య పాల్గొన్నారు.

కోదాడ టౌన్ : ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ గెలుపునకు ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలని బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు సుంకర అజయ్‌కుమార్, బొల్లం కల్యాణ్‌యాదవ్ అన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన మునగాల మండల యూత్ నాయకుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలు, మ్యానిఫెస్టోను ప్రతి గ్రామాన గడపగడపకు వివరించాలన్నారు. బీఆర్ఎస్వీ అధ్యక్షుడు పాషా ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ప్రదీప్, పలువురు నాయకులు పాల్గొన్నారు.